వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 47 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## ఎల్బీనగర్ వాసి దుగుంట్ల శ్రీధర్ తెలంగాణ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గా నియామకం






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**హైదరాబాద్: -ప్రజా స్వేచ్ఛ**

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని ఎల్బీనగర్ నివాసి అయిన ప్రముఖ న్యాయవాది శ్రీ దుగుంట్ల శ్రీధర్, తెలంగాణ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ నియామకంపై రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాల న్యాయవాదులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ, బీసీ వర్గాల అభ్యున్నతికి, న్యాయవాద రంగంలో వారి ప్రాతినిధ్యాన్ని పెంపొందించడానికి శ్రీధర్ గారి నియామకం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఆయన సమర్థత, నిబద్ధత, నిస్వార్థ సేవకు ఇది లభించిన గౌరవమని కొనియాడారు. శ్రీధర్ గారి నాయకత్వంలో తెలంగాణలోని బీసీ న్యాయవాదుల సమస్యలు, హక్కులు మరింత సమర్థవంతంగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని జరిగిన అభినందన సభలో, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ శేరీ ప్రతాపరెడ్డి, శ్రీధర్ గారిని శాలువాతో సత్కరించి, వారి భవిష్యత్ కార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీ గాల్ రెడ్డి, శ్రీ కార్తీక్ బాసెట్టి, మరియు పలువురు సీనియర్ న్యాయవాదులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.శ్రీధర్ గారి నియామకం తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా న్యాయవాద వర్గాల్లో, ఒక కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఈ నియామకం ద్వారా రాష్ట్రంలోని బీసీ న్యాయవాదుల సంఘటిత శక్తి మరింత పెరుగుతుందని, తద్వారా సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరిగే పోరాటాలు బలపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

### తెలంగాణ బీసీ న్యాయవాదుల సంఘం: లక్ష్యాలు, ఆశయాలు

తెలంగాణ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ ప్రధాన లక్ష్యాలు:

బీసీ వర్గానికి చెందిన న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధికి, ఆర్థిక స్థిరత్వానికి కృషి చేయడం.

సామాజిక న్యాయం కోసం పోరాటం: వెనుకబడిన వర్గాల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు న్యాయపరంగా పోరాడటం.

ప్రాతినిధ్యం పెంపు: న్యాయమూర్తుల నియామకాలలో, ప్రభుత్వ న్యాయవాదుల పదవుల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా కృషి చేయడం.

శిక్షణ, అవగాహన కార్యక్రమాలు

యువ న్యాయవాదులకు శిక్షణ, మార్గదర్శనం ఇవ్వడం.

ఈ లక్ష్యాల సాధనలో శ్రీధర్ గారు క్రియాశీలకంగా వ్యవహరిస్తారని, బీసీ న్యాయవాదులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, వారిని మరింత శక్తివంతం చేస్తారని ఆశించారు.

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 47 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

## ఎన్డీఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్..ఇండియా అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి

- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రం 6 నుంచి ఓట్ల లెక్కింపు.. వెంటనే ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర -మిగతా 3 లో





# టార్గెట్ 100 డేస్

- వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు
- బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ

మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను -మిగతా 3 లో



### ఆధార్‌ను గుర్తింపు కార్డుగా
# అంగీకరించండి..

- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం..!

న్యూఢిల్లీ,

బిహార్ ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ రివిజన్ కేసులో సుప్రీంకోర్టు ఆధార్ చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు అని స్పష్టం చేసింది. అయితే, అది పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమని తేల్చి చెప్పింది. బీహార్ ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ రివిజన్ కేసుపై విచారణ సందర్భంగా సోమవారం.. ఓటర్లు తమ పేరును ఓటరు జాబితాలో చేర్చేందుకు ఆధార్ కార్డును 12వ పత్రంగా పరిగణించాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే 11 పత్రాల జాబితాను విడుదల చేసింది. గతంలో జారీ చేసిన పత్రాల జాబితాలో ఆధార్ కార్డును మాత్రం చేర్చలేదు.తాజాగా సుప్రీంకోర్టు ఆధార్ కార్డును 12వ పత్రంగా అంగీకరించాలని ఆదేశించింది. ఆధార్ కార్డును ఆమోదించేందుకు వీలుగా అధికారులకు సూచనలు జారీ చేయాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి సూచించింది. అయితే, ఆధార్ కార్డును పౌరసత్వ రుజువుగా పరిగణించలేమని సుప్రీంకోర్టు క్లారిటీ ఇచ్చింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘానికి సుప్రీం -మిగతా 3 లో




### గోదావరితో హైదరాబాద్
# నీటి గోస తీరుస్తాం

## ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం

- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- మూసీ ప్రక్షాళన చేపట్టి తీరుతాం
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సీఎం రేవంత్

హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ

హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను -మిగతా 3 లో



# భారత్‌లోకి టిక్ టాక్ రీఎంట్రీ..?

- స్పష్టతనిచ్చిన కేంద్ర మంత్రి.. ఇంతకీ ఏం చెప్పారంటే..?

న్యూఢిల్లీ, -

చైనాకు చెందిన ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ సేవలు భారత్‌లో మళ్లీ అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై కేంద్రం తాజాగా స్పందించింది. టిక్‌టాక్ రీఎంట్రీ వార్తలను తోసిపుచ్చింది.ఈ మేరకు టిక్‌టాక్‌పై నిషేధాన్ని ఎత్తివేసే ప్రణాళిక పరిశీలనలో లేదని కేంద్ర ఐటీ, సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. మనీకంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఈ విషయంపై ప్రభుత్వంలో ఎలాంటి చర్చలూ జరగలేదని వెల్లడించారు. -మిగతా 3 లో

### పార్టీ నిర్ణయం మేరకే
# కవిత సస్పెన్షన్

- అందరితో చర్చించిన తరవాతే కేసీఆర్ నిర్ణయం
- కాళేశ్వరం నీరు వాడుకుంటు బద్నాం చేస్తారా
- మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు




హైదరాబాద్,--ప్రజా స్వేచ్ఛ

మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరు చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె -మిగతా 3 లో

### ఆర్థిక సంక్షోభం సృష్టించిన
# ఘనుడు కేసీఆర్

## పాలన పరంగా రాష్ట్రాన్ని నాశనం చేసిన బీఆర్ఎస్

- మేడిగడ్డ కుంగిందని చెబితే ఎదురుదాడి
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది
- రాహుల్‌ను ప్రధాని చేయడానికి ప్రతి ఒక్కరు కృషి
- టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క



హైదరాబాద్, --ప్రజా స్వేచ్ఛ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ -మిగతా 3 లో



### సోషల్ మీడియా బ్యాన్‌పై
# నేపాల్‌లో ఆందోళనలు..

- ఎనిమిది మంది మృతి..
- 100 మందికిపైగా గాయాలు

3 లో

# 21 నుంచి దసరా సెలవులు

హైదరాబాద్ --ప్రజా స్వేచ్ఛ




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

### బీసీ రిజర్వేషన్లపై
# ముందే చెప్పాం

## బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు



హైదరాబాద్, --ప్రజా స్వేచ్ఛ

బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని -మిగతా 3 లో

## వాట్సాప్ సేవల్లో అంతరాయం..

సోషల్ మీడియా వేదికగా యూజర్ల ఫిర్యాదులు



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

మెటాకు చెందిన ప్రముఖ మెసింజర్ యాప్ వాట్సాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. భారత్ లోని యూజర్లు యాప్‌ను ఉపయోగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమకు ఎదురైన సమస్యలపై వినియోగదారులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ సమస్య తలెత్తింది. వాట్సాప్ సేవల్లో అంతరాయంపై దాదాపు 410కిపైగా ఫిర్యాదులు వచ్చాయి. వాట్సాప్‌లో మెసేజ్‌లు వెళ్లడం లేదని, స్టేటస్‌లు కూడా అప్‌లోడ్ కావడం లేదని పేర్కొంటున్నారు. దీంతో వారంతా తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు తెలిపారు. దాదాపు 54 శాతం మంది యూజర్లు సర్వర్ కనెక్షన్‌లో సమస్యల గురించి ఫిర్యాదు చేశారు. 24 శాతం మంది డెస్క్‌టాప్‌లో, 22 శాతం మొబైల్ యాప్‌లో అంతరాయాలు ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. యూజర్ల ఫిర్యాదులతో సోషల్ మీడియాలో 'వాట్సాప్ డౌన్..' హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో ఉంది.

## భారత పర్యటనకు ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి..

బలపడనున్న ద్వైపాక్షిక బంధం



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారత పర్యటనకు రానున్నారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు బెజలెల్ స్మోట్రిచ్ భారత్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. రెండు దేశాల మధ్య కొంత కాలం నుంచి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలనే విషయంలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి.ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి భారత పర్యటన సందర్భంగా భారత్–ఇజ్రాయెల్ 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ' పై సంతకం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం దిశగా అడుగులు పడనున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. పర్యటనలో భాగంగా స్మోట్రిచ్ గాంధీనగర్‌లోని భారతదేశ ప్రపంచ ఆర్థికసేవల కేంద్రాన్ని సైతం సందర్శించనున్నారు.బెజలెల్ స్మోట్రిచ్.. భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌లతో భేటీ కానున్నట్లు అధికారులు చెప్పారు. ఇరుదేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించడం, బలమైన, స్థితిస్థాపక పెట్టుబడి వాతావరణాన్ని సృష్టించడం, ప్రపంచ పరిస్థితులు వంటి విషయాలపై ఇరువర్గాల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది.పర్యటన సందర్భంగా బెజలెల్ ఢిల్లీతోపాటు ముంబై, ఇతర ప్రాంతాలను సందర్శించనున్నట్లు తెలుస్తోంది. ఈ సంవత్సరం ఇజ్రాయెల్ మంత్రులు భారత్‌కు రావడం ఇది నాలుగోసారి. ఇజ్రాయెల్ పర్యాటక మంత్రి హైమ్ కాట్జ్, పరిశ్రమల మంత్రి నిర్ బర్కత్, వ్యవసాయం, ఆహార భద్రతా మంత్రి అవి డిక్టర్ ఈ ఏడాది ప్రారంభంలో భారత్‌ను సందర్శించారు.

## అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్ల జీతాల పెంపు

నితీష్‌కుమార్ హామీ



**పాట్నా**

**-ప్రజా స్వేచ్ఛ**

త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సిఎం నితీష్‌కుమార్ మరోసారి సిఎం అయ్యేందుకు ఆ రాష్ట్ర ప్రజలకు వరాల జల్లు కురిపిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రజాకర్షక పథకాలను ఆయన ప్రకటించారు. తాజాగా చిన్నారులకు, గర్భిణీలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్లకు జీతాలు పెంచుతామని నితీష్‌కుమార్ హామీ ప్రకటించారు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో 1.20 లక్షలకు పైగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఉన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే.. అంగన్‌వాడీ వర్కర్స్ (సేవికా) ఇప్పుడు పొందుతున్న 7 వేల జీతాన్ని.. 9 వేలకు పెంచుతామని, హెల్పర్స్( సహాయకా) జీతం 4 వేల నుంచి, 4,500లకి పెంచుతామని ఆయన సోమవారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈ జీతాల పెంపు ఆయా విభాగాలకు ఆదేశాలు జారీ చేయబడ్డాయని నితీష్ తెలిపారు.

## కుల్గాంలో కాల్పులు

ఉగ్రవాది మృతి



**జమ్ముకాశ్మీర్ - -ప్రజా స్వేచ్ఛ**

కాశ్మీర్‌లోని కుల్గాంలో కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఉగ్రవాది మృతి చెందగా, ఒక సైనికుడు గాయపడ్డారని సైన్యం సోమవారం తెలిపింది. ఉగ్రవాద నిరోధక ఆపరేషన్‌లో భాగంగా సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక ఉగ్రవాది మృతి చెందగా, ఆర్మీ అధికారికి గాయాలు అయ్యాయి. సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ట్రంప్ పాదరసం లాంటి వాడు

-ఎప్పుడు ఎలా మాట్లాడుతాడో చెప్పలేం
-ట్రంప్ వ్యాఖ్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి
-కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సూచన




**న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ**

ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తి అని థరూర్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభివర్ణించారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయన్నారు. భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ సానుకూలంగా మాట్లాడగానే ప్రధాని నరేంద్రమోదీ స్పందించ డంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని త్వరగా స్పందించినప్పటికీ, రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయన్నారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని తెలిపారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ట్రంప్ వల్ల కలిగిన బాధ, అవమానాన్ని త్వరగా మర్చిపోలేమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం. రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నాను. భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలా ఉన్నాయి. కాబట్టి అంత త్వరగా క్షమించలేరు. ఆ పరిణామాలను అధిగమించాల్సి ఉందని థరూర్ మాట్లాడారు. ?భారత్ విషయంలో తప్పు చేశానని ట్రంప్‌నకు అర్థమైంది కాబట్టే స్వరం మార్చారని ఇండియా మాజీ దౌత్యవేత్త కేపీ ఫాబియన్ అన్నారు. దూకుడుగా ముందుకెళ్లి తప్పుచేసినట్లు ట్రంప్ గ్రహించారని పేర్కొన్నారు. రష్యా చమురుకొంటే 25 శాతం అదనపు సుంకం విధించడం ట్రంప్‌నకు ఆశించిన ఫలితం ఇవ్వలేదన్నారు. 'ట్రంప్ వ్యాఖ్యలకు తగినట్లు-గా ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. కానీ, దీనితోనే వివాదం ముగిసిపోయిందనే నిర్ధరణకు రాకూడదు. ఇండియా ఎప్పటికీ ఇండియాగానే ఉంటు-ంది. ఇండియా నాగరిక దేశం. భారత్ మరే ఇతర దేశాన్ని అనుసరించదు. ప్రతిఒక్క దేశంతో స్నేహ సంబంధాలు కోరుకుంటు-ంది. వ్యాపారం చేస్తుంది. కానీ, ఇతరుల ఆదేశాలకు తలొగ్గదు' అని ఫాబియన్ చెప్పారు.

## పేరు మార్చుకున్న ఓయో కంపెనీ..

-ఐపీవో ముంగిట కీలక నిర్ణయం!



**న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ**


ఓయో కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ మాతృ సంస్థ ఒరావెల్ స్టేస్ పేరును ప్రిజంగా మార్చుకుంది. కార్పొరేట్ గుర్తింపులో భాగంగా తమ కంపెనీ పేరును ప్రిజం లైఫ్ ( సంక్షిప్తంగా ప్రిజం)గా మార్చామని ఓయో షేర్ హోల్డర్లకు రాసిన లేఖలో బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు రితేశ్ అగర్వాల్ ప్రకటించారు. కాగా, ఓయో పేరు మాత్రం బ్రాండ్‌గా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఐపీవోకు వెళ్లడానికి ముందు ఓయో మాతృసంస్థ తమ పేరును మార్చుకోవడం గమనార్హం.తమ ప్లాట్‌ఫామ్‌కు సంబంధించిన వివిధ బ్రాండ్లను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రిజం ఒక గొడుగులా పనిచేస్తుందని రితేశ్ అగర్వాల్ ఆ లేఖలో పేర్కొన్నారు. మేం సమర్థంగా పనిచేయడానికి, మేం ఎవరో స్పష్టంగా తెలియజేయడానికి ఇది సహాయపడుతుందని తెలిపారు. తమ విభిన్న బ్రాండ్లను ప్రిజం కలుపుతుందని ఆయన వివరించారు. కాగా, ఓయో గ్రూప్ పోర్ట్‌ఫోలియోలో ఓయో, మోటెల్ 6, టౌన్‌హౌస్, సండే, పాలెట్ వంటి బ్రాండ్లు ఉన్నాయి. వెకేషన్ హోమ్స్ విభాగంలో బెల్విల్లా, డాన్ సెంటర్, చెక్ మైగెస్ట్, స్టూడియో ప్రెస్టీజ్ వంటి వివిధ బ్రాండ్లు ఉన్నాయి. ఎక్స్‌టెండెడ్ స్టే విభాగంలో స్టూడియో 6ను నిర్వహిస్తోంది. అమెరికాలో జీ6 హాస్పిటాలిటీ నుంచి కొనుగోలు చేసింది. ఇవన్నీ కూడా ఇప్పుడు ప్రిజం గ్రూప్ కింద పనిచేయనున్నాయి.

**ప్రిజం పేరునే ఎందుకు పెట్టారు?**

ఐపీవోకు వెళ్లడానికి ముందు ఓయో మాతృసంస్థ ఒరావెల్ స్టేస్ పేరును మార్చాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు కొత్త పేరును సూచించాలని ప్రపంచవ్యాప్తంగా ఒక పోటీని పెట్టింది. ఇందులో ఆరు వేలకుపైగా సూచనలు వచ్చాయి. వాటి మేరకు ప్రిజం పేరును ఎంపిక చేశారు. ఇక ఓయో కంపెనీని రితేశ్ అగర్వాల్ 2012లో స్థాపించారు. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 35 దేశాల్లో 100 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందిస్తోంది.

## ఉత్తర కశ్మీర్‌లో భారీగా గుర్తు తెలియని సమాధులు..


90 శాతం ఉగ్రవాదులవే



**శ్రీనగర్ -ప్రజా స్వేచ్ఛ**

జమ్ముకశ్మీర్‌లోని ఉత్తర కశ్మీర్‌లో పెద్ద సంఖ్యలో గుర్తు తెలియని సామూహిక సమాధులున్నాయి. అయితే వీటిలో 90 శాతం ఉగ్రవాదుల సమాధులేనని తేలింది. కశ్మీర్‌కు చెందిన సేవ్ యూత్ సేవ్ ఫ్యూచర్ ఫౌండేషన్ అనే ఎన్జీవో సంస్థ ఈ సమాధులపై అధ్యయనం చేసింది. వజహత్ ఫరూక్ భట్ నేతృత్వంలోని బృందం ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా, కుప్వారా, బందిపోరా, మధ్య కశ్మీర్‌లోని గండర్‌బాల్ సరిహద్దు జిల్లాలలోని 373 స్మశాన వాటికలను భౌతికంగా పరిశీలించింది. ట్యాగింగ్, ఫొటోగ్రాఫిక్ డాక్యుమెంటేషన్, స్థానికుల సాక్ష్యాలు, అధికారిక రికార్డుల ఆధారంగా మొత్తం 4,056 సమాధులను గుర్తించారు. వీటిలో 90 శాతం విదేశీ, స్థానిక ఉగ్రవాదులకు చెందిన సమాధులేనని నిర్ధారించారు.కాగా, మొత్తం 4,056 సమాధుల్లో 2,493 సమాధులు (61.5 శాతం) తీవ్రవాద కార్యకలాపాల్లో మరణించిన విదేశీ ఉగ్రవాదులకు చెందినవిగా ఈ బృందం గుర్తించింది. 1,208 సమాధులు (29.8 శాతం) భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్లలో మరణించిన కశ్మీర్‌కు చెందిన స్థానిక ఉగ్రవాదులకు చెందినవిగా స్థానికులు, వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు. ఇక్కడ కేవలం తొమ్మిది (0.2 శాతం) మాత్రమే పౌర సమాధులను కనుగొన్నారు. మరోవైపు 1947లో జరిగిన కశ్మీర్ యుద్ధంలో మరణించిన గిరిజన ఆక్రమణదారులకు చెందిన 70 సమాధులను కూడా ఈ అధ్యయన బృందం గుర్తించింది. ఈ ప్రాంతంలో సంఘర్షణకు సంబంధించిన ఖననాల చరిత్రను హైలైట్ చేసింది. 'సత్యాన్ని వెలికితీయడం: ఎ క్రిటికల్ స్టడీ ఆఫ్ అన్‌మార్క్డ్ అండ్ అన్‌ఐడెంటిఫైడ్ గ్రేవ్స్ ఇన్ కశ్మీర్ వ్యాలీ' అనే పేరుతో ఒక నివేదికను రూపొందించింది. కాగా, తమ అధ్యయన నివేదికను ప్రభుత్వ సంస్థలకు అందజేస్తామని వజహత్ ఫరూక్ భట్ తెలిపారు. ఉత్తర కశ్మీర్‌లోని గుర్తు తెలియని సామూహిక సమాధులపై ఉన్న ఆరోపణలు, భిన్న కథనాలు, అపోహలను తమ అధ్యయనం నివృత్తి చేస్తుందని అన్నారు. ప్రజల నిధులతో నిర్వహించే ఈ ఎన్జీవో సంస్థ 2018లో ఈ ప్రాజెక్టును ప్రారంభించి 2024లో ప్రాథమిక పనిని పూర్తి చేసిందని వివరించారు.


## భారత్‌పై ఆంక్షలు సరైన నిర్ణయమే



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

రష్యా చమురు కొనుగోలు కారణం చూపి భారత్ సహా పలు దేశాలపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా సుంకాలు, ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ట్రంప్ నిర్ణయంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా స్పందించారు. ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించారు. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు సరైన నిర్ణయమే అంటూ వ్యాఖ్యానించారు.అమెరికన్ మీడియా ఏబీసీతో జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. భారత్ సహా రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగి ఉన్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను సమర్థించారు. ఈ చర్యను సరైన నిర్ణయంగా అభివర్ణించారు. 'రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించే దేశాలపై సుంకాలు విధించాలన్న ఆలోచన సరైనదని నేను భావిస్తున్నాను' అని పేర్కొన్నారు. ఇటీవలే టియాంజెన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ కలిసి వేదిక పంచుకోవడంపై విలేకరుల ప్రశ్నకు జెలెన్‌స్కీ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఉక్రెయిన్‌లో శాంతి తీసుకువచ్చేందుకు తాజాగా జరుగుతున్న అన్ని ప్రయత్నాలను తాము స్వాగతిస్తున్నామని భారత్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. సాధ్యమైనంత త్వరితంగా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని మానవాళి కోరుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని మోదీ తెలియచేశారు. ఇరు దేశాల మధ్య సంధికి భారత్ ప్రయత్నిస్తున్నప్పటికీ న్యూ ఢిల్లీపై జెలెన్‌స్కీ నుంచి ప్రతికూల ప్రకటన వెలువడటం గమనార్హం.

## క్యాన్సర్ వ్యాక్సిన్ సిద్ధం ..రష్యా



**మాస్కో**

**-ప్రజా స్వేచ్ఛ**

రష్యా కొత్తగా తయారుచేసిన క్యాన్సర్ వ్యాక్సిన్ ప్రి క్లినికల్ ట్రయల్స్‌లో అధిక ప్రభావం చూపించిందని, ఉపయోగానికి సిద్ధమైందని ఫెడరల్ మెడికల్ బయోలాజికల్ ఏజెన్సి అధిపతి వెరోనికా స్క్వోర్త్సోవా తెలిపారు. ఈ వ్యాక్సిన్‌కు రష్యా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అనుమతి కోసం వేచిచూస్తోందన్నారు. వ్లాదివోస్తోక్‌లో జరిగిన ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ, మూడేళ్ల ప్రిక్లినికల్ ట్రయల్స్‌లో వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలు చూపిందని తెలిపారు. ట్రయల్స్‌లో వ్యాక్సిన్ యొక్క భద్రతను నిరూపించాయి, దానిని పదేపదే వాడటంతో పాటు దాని అధిక సామర్థ్యాన్ని కూడా రుజువుచేశాయి. ఇది ట్యూమర్ పరిమాణం తగ్గడం, పెరుగుదల నెమ్మదించడంతో సంబంధం ఉంది," అని స్క్వోర్త్సోవా అన్నారు. కొన్ని క్యాన్సర్లలో ఈ ప్రభావం 60-80% వరకు చేరిందని ఆమె తెలిపారు. వేసవి చివరిలో క్లినికల్ వాడుకకు అనుమతి పొందేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖకు సమర్పించాం. వ్యాక్సిన్ వాడుకకు సిద్ధంగా ఉంది, మేము అనుమతి కోసం వేచిచూస్తున్నాం." వ్యాక్సిన్ గమలేయా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ అండ్ మైక్రోబయాలజీ తయారు చేసింది. ఇదే ఇన్‌స్టిట్యూట్ రష్యా స్పుత్నిక్ కోవిడ్-19 వ్యాక్సిన్‌ను కూడా అభివృద్ధి చేసింది

# టార్గెట్ 100 డేస్

(మొదటి తరువాయి)

సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించండి..

(మొదటి తరువాయి)

భారీ ఉపశమనం ఇచ్చింది. ఆధార్ కార్డు చెల్లుబాటును తనిఖీ చేసేందుకు ఎన్నికల సంఘానికి పూర్తి అధికారం ఉంటుందని తెలిపింది. ఆధార్ కార్డు చూపించి ఓటర్ల జాబితాలో చేర్చాలని ఆర్జేడీ పార్టీతో పాటు పలువురు డిమాండ్ చేశారు. ఆయా పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. బూత్ లెవల్ అధికారులు ఆధార్ కార్డులను అంగీకరించడం లేదని ఆర్జేడీ తరపున విచారణకు హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ అధికారులకు సూచనలు జారీ చేయలేదని సిబల్ తెలిపారు. ఎన్నికల కమిషన్ తరపున సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది హాజరయ్యారు. ఆధార్ కార్డును పౌరసత్వ రుజువుగా అంగీకరించలేమంటూ వాదనలు వినిపించారు. పాస్‌పోర్ట్, జనన ధ్రువీకరణ పత్రం తప్ప.. ఎన్నికల కమిషన్ జాబితా చేసిన 11 పత్రాలను కూడా పౌరసత్వ రుజువుగా పరిగణించబోమని జస్టిస్ బాగ్చి స్పష్టం చేశారు.

## భారత్‌లోకి టిక్ టాక్ రీఎంట్రీ..?

(మొదటి తరువాయి)

భారత్‌లో టిక్‌టాక్‌పై విధించిన నిషేధం ఎత్తివేతకు సంబంధించిన ఎటువంటి ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు. భారతీయ, చైనా సైనిక బలగాల మధ్య గల్వాన్ ఘర్షణ తర్వాత భద్రతా కారణాలు చూపుతూ భారత ప్రభుత్వం 2020లో టిక్‌టాక్‌ను నిషేధించిన విషయం తెలిసిందే. టిక్ టాక్‌తోపాటు వందలాది చైనీస్ గేమింగ్ యాప్‌లను భారత ప్రభుత్వం నిషేధించింది. ఆ తర్వాత కూడా భారత్‌లో ఏదోవిధంగా కొనసాగేందుకు శాయశక్తులా ప్రయత్నించిన టిక్ టాక్ కంపెనీ ఎట్టకేలకు 2023 ఫిబ్రవరి 28న మూతపడింది. అప్పటి నుంచి భారత్‌లో అందుబాటులో లేదు. అయితే, ట్రంప్ సుంకాల మోతతో అమెరికా-భారత్ మధ్య కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. భారతీయ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాలు విధించినప్పటి నుంచి భారత్, చైనా మధ్య సంబంధాలలో పురోగతి కనిపిస్తోంది. భారత్‌కు ఎరువులు, అరుదైన ఖనిజాలు, సొరంగాలను తవ్వే మిషన్ల ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు చైనా ఇటీవలే ప్రకటించింది. ఆ తర్వాత టియాంజిన్‌లో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు జరిగిన షాంఘై సహకార సంస్థల(ఎస్‌సీఓ) సదస్సుకు ప్రధాని మోదీ హాజరైన విషయం తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ పరిణామాలతో మళ్లీ భారత్‌లోకి అడుగుపెట్టబోతోందంటూ వార్తలు పుట్టుకొచ్చాయి. దీనిపై ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే క్లారిటీ ఇచ్చాయి కూడా. ఇప్పుడు ఐటీ, సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా స్పష్టతనిచ్చారు.

## పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్

(మొదటి తరువాయి)

మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ- ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

## బీసీ రిజర్వేషన్లపై ముందే చెప్పాం

(మొదటి తరువాయి)

దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు- ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

(మొదటి తరువాయి)

గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.

అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్‌ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్‌ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనపుడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

(మొదటి తరువాయి)

మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్‌ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే

వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలెం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కేసీఆర్

(మొదటి తరువాయి)

పార్టీని బీఆర్‌ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని..ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

# సోషల్ మీడియా బ్యాన్‌పై నేపాల్‌లో ఆందోళనలు..

### ఎనిమిది మంది మృతి.. 100 మందికిపైగా గాయాలు

**న్యూఢిల్లీ,**

హిమాలయ దేశం నేపాల్ లో ఘర్షణ వాతావరణం నెలకొంది. సోషల్ మీడియాపై విధించిన నిషేధం హింసకు దారి తీసింది. నేపాల్ ప్రభుత్వం ఇటీవలే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్, స్నాప్‌చాట్ తదితర 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ఖాట్మాండూలోని నేపాల్ పార్లమెంట్ వైపుకు నిరసనకారులు దూసుకెళ్లారు.



అప్రమత్తమైన పోలీసులు ఆందోళనకారులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. దీంతో భద్రతా దళాలు రబ్బర్ బుల్లెట్స్‌తో కాల్పులు జరిపారు. అంతేకాదు, టియర్ గ్యాస్, వాటర్ కెనాన్స్ ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 100 మందికిపైగా గాయపడ్డారు.పరిస్థితిని ముందే అంచనా వేసిన అధికారులు సోమవారం న్యూ బనేశ్వర్, చుట్టుపక్కల ప్రాంతాలలో కర్ఫ్యూ విధించారు. నిరసనలో పాల్గొన్న వేలాది మంది యువకులు వీధుల్లోకి రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిరసనకారులు నిషేధిత ప్రాంతంలోకి చొరబడటంతో పరిస్థితి మరింత దిగజారింది. దీంతో సైన్యం రంగంలోకి దిగాల్సి వచ్చింది. మరోవైపు ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 12:30 నుండి రాత్రి 10 గంటల వరకు నగరంలో కర్ఫ్యూ విధిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## సంపాదకీయం

# లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ


అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్దిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

# మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

-నల్లగొండకు మాట ఇచ్చా.. నిలబెట్టుకుంటా
-నెత్తిన నీళ్లు చల్లుకుంటే పాపాలు పోవు
-శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాల తరలింపు
-కడుపులో విషం పెట్టుకొని ప్రాజెక్టులు ఆపకండి
-హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకే గోదావరి తాగునీటి సరఫరా పథకం
-గోదావరి ఫేజ్-2,3 పనుల శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి



**రంగారెడ్డి ,ప్రజా స్వేచ్ఛ**
కాలుష్యంతో నిండిపోయిన మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ మేరకు విషతుల్యమైన నీటితో ఇబ్బందులు పడుతున్న నల్లగొండవాసులకు మాట ఇచ్చాననీ, కచ్చితంగా ఆ మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. దానికోసమే మూసీ ప్రక్షాళన కోసమే మూసీ రివర్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం ఉస్మాన్‌సాగర్ వద్ద రూ.7,360 కోట్ల వ్యయంతో చేపట్టనున్న గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేస్ -2, 3 పనులకు సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరానికి వందేండ్లకు పైగా తాగునీరు అందుతున్నదంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టే కారణమని అన్నారు. కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు. 1965లో మంజీరా నది నుంచి, 2002లో కృష్ణా నది జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి, ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని చెప్పారు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని, తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారని పరోక్షంగా గత ప్రభుత్వ వైఫల్యాల్ని ఎత్తిచూపారు. నెత్తిమీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్లు చేసిన పాపాలు పోవని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడిందన్నారు. 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలించబోతున్నామనీ,



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఇందులో 16 టీఎంసీలు హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం, 4 టీఎంసీలతో చెరువులను నింపుకుంటూ మూసీకి తరలించి, మూసీని ప్రక్షాళన చేస్తామని వివరించారు. పదేండ్లు అధికారంలో ఉన్నవాళ్లు మూసీనది ప్రక్షాళన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలిస్తున్నామనీ, ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నరని అన్నారు. తుమ్మిడిహెట్టీ దగ్గర ప్రాణహిత చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ముఖ్యమంత్రితో మాట్లాడుతానని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేస్తామనీ, దీనికి అందరూ కలిసి రావాలని కోరారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9న తెలంగాణ సమాజానికి అంకితం చేస్తామని ప్రకటించారు. 'మూసీ నది మురికి కూపంగా ఉండాలి%ా% గంగా, యమునా, సబర్మతీ నదులు మాత్రమే ప్రక్షాళన కావాలా?' అని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. ఎవరు అడ్డుపడినా మూసీ ప్రాజెక్టు విషయంలో ముందుకేవెళ్తామన్నారు. కొందరు తాటిచెట్టులా ఎదిగినా బుద్ధి మాత్రం రాలేదని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జంటనగరవాసులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఈ బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రాబోయే రెండేండ్లలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేలా అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తూ, వాటిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వ సమీక్షలకు సీఎం రేఖా గుప్తా భర్త..

## ఢిల్లీ ప్రభుత్వంపై ఆప్ విమర్శలు



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
ఢిల్లీ సీఎం రేఖా గుప్తా వివాదంలో చిక్కుకున్నారు. షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి సీఎం భర్త మనీశ్ గుప్తా హాజరుకావడం ఢిల్లీ రాజకీయాల్లో కలకలం రేపింది. సమావేశానికి సంబంధించిన ఫొటోలు బయటకు రావడంతో బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష ఆప్ విరుచుకుపడింది.సీఎం భర్తకు ప్రభుత్వంలో ఎటువంటి హోదా లేకున్నా.. అధికారిక సమావేశాలకు ఎందుకు అనుమతించారంటూ ఆప్ సీనియర్ నేత, మాజీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ప్రశ్నించారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. కుటుంబ పాలనపై కాంగ్రెస్‌ను విమర్శించే బీజేపీ.. దీనికి ఏం సమాధానం చెప్తుందంటూ నిలదీశారు. ఇది కుటుంబ పాలన కాదా..? అంటూ ప్రశ్నించారు. భర్తకు ఎలాంటి అధికారాలు ఇవ్వాలని సీఎం రేఖా గుప్తా కోరుకుంటున్నారు..? అంటూ నిలదీశారు. ఈ మేరకు ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా వరుస ట్వీట్లు చేశారు. ప్రధాని మోదీ ఢిల్లీలో ఇద్దరు ముఖ్యమంత్రులను నియమించారంటూ ఆప్ నేత సంజయ్ సింగ్ విమర్శించారు. రేఖా గుప్తా ముఖ్యమంత్రి అయితే, ఆమె భర్త సూపర్ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యానించారు.


## వరదల వల్ల 48 మంది మృతి : ప్రధాని పర్యటన



**చండీగఢ్ ,ప్రజా స్వేచ్ఛ**
పంజాబ్‌లో ఇటీవల సంభవించిన వరదల వల్ల 48 మంది మృతి చెందారు. వందలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ ప్రకృతి విపత్తుకి వేలాది హెక్టార్లలో పంట నీటి మునిగింది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితిని పరిశీలించడానికి (మంగళవారం ప్రధాని మోడీ పంజాబ్‌లో పర్యటించనున్నారు. భారత సైన్యం, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), సరిహద్దు భద్రతా బలగాలు, పంజాబ్ పోలీసులు, జిల్లా అధికారులంతా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇప్పటికీ వారు కొనసాగిస్తున్నారు. వీరితో పాటు స్థానికులు, సినీ నటులు, సహాయ సంస్థలు సహాయక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై రెండో దశ ఆంక్షలకు సిద్ధం..

## ట్రంప్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ ,ప్రజా స్వేచ్ఛ**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ప్రకటన చేశారు. రష్యాకు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. క్రెమ్లిన్ నుంచి చమురు కొనుగోలు చేసే భారత్ సహా ఇతర దేశాలపై రెండో దశ ఆంక్షల ప్రభావం పడనున్నట్లు వెల్లడించారు.ఉక్రెయిన్‌పై రష్యా నిన్న భీకర దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో కీవ్‌లోని కీలకమైన ప్రభుత్వ సముదాయాన్ని మాస్కో దళాలు ధ్వంసం చేశాయి. ఈ దాడి తర్వాత ట్రంప్ నుంచి రెండో దశ ఆంక్షల ప్రకటన వెలువడింది. రష్యా దాడి నేపథ్యంలో వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో విలేకరులు ట్రంప్‌కు పలు పశ్నలు సంధించారు. రష్యా లేదా చమురు కొనుగోలు చేసే దేశాలపై చర్యలు తీసుకుంటారా..? అని అధ్యక్షుడిని ప్రశ్నించారు. దీనికి 'అవును, అందుకు సిద్ధంగా ఉన్నాం' అంటూ ట్రంప్ సమాధానమిచ్చారు.

# జమ్మూ కాశ్మీర్‌తో సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు




**ఢిల్లీ ,ప్రజా స్వేచ్ఛ**
ఉగ్రవాద కుట్ర కేసుపై దర్యాప్తు భాగంగా సోమవారం జమ్మూ కాశ్మీర్‌తో సహా ఐదు రాష్ట్రాలలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోదాలు నిర్వహించిందని అధికారులు తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లోని 22 ప్రదేశాలలో ఈ సోదాలు జరుగుతున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా, కుల్గాం, అనంత్‌నాగ్ మరియు పుల్వామా జిల్లాల్లో సోదాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ 1

**వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్థిరాభివృద్ధి**
**కర్నాటక, హర్యానాను అధిగమించాం**
**మూడు నెలల్లో 33.64 శాతం వార్షిక రుణాలు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**




**హైదరాబాద్** ప్రజా స్వేచ్ఛ
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట రూ. 30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని గుర్తు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇదొక రికార్డు అని గుర్తు చేశారు. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వండి, ఆస్తుల తాకట్టు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలని చెప్పారు. రైతులపై ఒత్తిడి చేయకూడదన్నారు. బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలోచించాలని సూచించారు. మన తెలంగాణ రాష్ట్రం దేశంలో తలసరి ఆదాయంలో (ప్రతి వ్యక్తి ఆదాయంలో రూ. 3.87 లక్షలతో) అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కర్నాటక, హర్యానాను అధిగమించి, ఐదేండ్ల తర్వాత తొలిసారి ఈ అగ్రస్థానాన్ని సాధించిందని అన్నారు. వ్యవసాయం పరిశ్రమలు, సేవా రంగం స్థిరమైన వద్ధితో మొత్తంగా తెలంగాణ దేశంలోనే అత్యంత చురుకైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మనమందరం దీని నుంచి ప్రేరణ పొంది, మన ప్రజల సమగ్ర సంక్షేమం కోసం మరింత కషికి ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. తెలంగాణ రైసింగ్ లో బ్యాంకర్ల పాత్ర ఉంది ఉన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణాల విభాగంలో మంచి ఫలితాలు సాధించటం పట్ల సంతోషంగా ఉందనీ తెలిపారు. ప్రాధాన్య రంగంలో వార్షిక ప్రణాళిక రుణ లక్ష్యాలలో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మొదటి త్రైమాసికంలోనే 33.64 శాతం సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నిరంతరం అధిక రేషియోను కొనసాగించడం గర్వకారణమన్నారు. ఈ త్రైమాసికంలో ఇది 126.50 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక




వ్యవస్థకు వెన్నెముకగా భావించి, పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణాలు ఉన్నాయన్నారు. వీటి ఫలితంగా వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా పెరుగుతోందన్నారు. వీటిలో గణనీయ సంఖ్యలో కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు పునరుద్ధరించి, రైతులకు నిధులు విడుదల చేశామన్నారు. వ్యాపారానికి అనుకూలమైన, సజనాత్మక విధానాలు ప్రభుత్వ చొరవల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి, పరిశ్రమల వద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట రూ. 30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలపై అల్ పార్టీల మీటింగ్



**దుబ్బాక - ,ప్రజా స్వేచ్ఛ**
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జూహర్ ఖాన్ అధ్యక్షా అన్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎలక్షన్ల నిర్వహణపైన అన్ని పార్టీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులతోటి స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించి నాయకుల యొక్క అభిప్రాయాన్ని తీసుకోవడం జరిగింది. మండలంలో ఒక్క జడ్పిటిసి, 9 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని తెలిపారు. మండలంలో మొత్తం 44 భూతులు ఉన్నాయని తెలిపారు. బూత్ వారిగా ఓటల్ రా ఈ యొక్క వివరాలు నమోదు చేయబడిందని తెలిపారు. మండలంలో మొత్తం ఓటర్లు 24వేల 39 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవర మైపాల్ యాదవ్, ఎంపీ ఓ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ మరియు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై సమీక్ష

**కలెక్టర్ రాహుల్ రాజ్ సమావేశం.**



**మెదక్ జిల్లా- ,ప్రజా స్వేచ్ఛ**
ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు అమూల్యమైనదని ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా తదితర విషయాల పైన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమావేశం నిర్వహించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 21 జడ్పిటిసి, 190 ఎంపిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలు సజావుగా జరిగేలా 1052 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్లు. పురుషులు - 2,51,532 మంది, మహిళలు 2,71,787 మంది, ఇతరులు 08 మంది, మొత్తం 523327 మంది ఓటర్లున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. ముసాయిదా ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లాలోని అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. అభ్యంతరాలు పరిశీలించిన తర్వాత తుది ఓటరు మరియు పోలింగ్ కేంద్రాల జాభితాను ఈ 10వ తేదీన ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పి సీఈఓ, ఎల్లయ్య, డిపిఓ యాదయ్య , అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎలిగేడు మండల కాంగ్రెస్ నేతలు



**ఎలిగేడు, -ప్రజా స్వేచ్ఛ**
హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో సోమవారం ఎలిగేడు మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు ముఖ్యమంత్రిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## తాటికుంట వేటగాళ్లకు లైఫ్ జాకెట్లు పంపిణీ

**మల్దకల్ ప్రతినిధి - ,ప్రజా స్వేచ్ఛ**
తాటికుంట చేపల వేటగాళ్ల భద్రత కోసం మల్దకల్ ఎస్సై నందికర్ ఉచితంగా లైఫ్ జాకెట్లు పంపిణీ చేశారు. వేట సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడినప్పటికీ లైఫ్ జాకెట్లు శరీరాన్ని తేలియాడేలా చేసి, ఒడ్డుకు చేరుకునే అవకాశం కల్పిస్తాయి. చేపల వేటలో ప్రాణాపాయం కలగకుండా కాపాడే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ అభినందించింది. వేటగాళ్లు మరణించకూడదనే మంచి ఆలోచనతో చేపట్టిన ఈ ప్రయత్నానికి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా రాజిరెడ్డి




**దుబ్బాక - ,ప్రజా స్వేచ్ఛ**
సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా రాజిరెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నర్ర రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ మోడల్ స్కూలుకు చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఎంతో అనుబంధం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జపల్లి రాజు, చెన్నై భూపాల్ గౌడ్, గిరిని ప్రశాంత్,మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 300 దరఖాస్తులు స్వీకరణుసత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం



**కరీంనగర్, - ,ప్రజా స్వేచ్ఛ**
జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి 300 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులను బదిలీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం

-వర్గీకరణ వద్దురా కలసి ఉంటేనే ముద్దు రా
-దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వలింగం



**దుబ్బాక - ,ప్రజా స్వేచ్ఛ**
మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు ఈరోజు దుబ్బాక నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. జీవో నెంబర్ 99 రద్దు చేయాలని రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని ఏబిసిడి వర్గీకరణ ద్వారా మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీలో మాట్లాడాలని జీవో నెంబర్ 99 రద్దు గురించి ప్రభుత్వానికి తెలియజేయాలని ఈరోజు దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని దుబ్బాక నియోజకవర్గం లో మొట్టడించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ కాల్వ నరేష్, దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వలింగం, అంబేద్కర్ సంఘం సెక్రటరీ ఆస శేఖర్, బాబాజీ శ్రీనివాస్, ఆస రాజేష్, ఆస ప్రభాకర్, శేఖర్ రావు బాబాజీ రాజేష్, బైండ్ల నారాయణ, మాల సంఘాల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో ప్రత్యేక అతిథులు



**గద్వాల, ,ప్రజా స్వేచ్ఛ**
గద్వాల పట్టణంలోని జమ్మిచేడు దగ్గర హరిత హోటల్‌లో జరిగిన టి ఎన్ ఆర్ జగదీష్ కుమారుడి జన్మదిన వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వీరి వెంట ఎస్ వి ఆర్ రాజు యాదవ్, వంట భాస్కర్, బి ఆర్ కెన్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు, మధు ముదిరాజ్, నెంబర్ నరసింహ, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతి వెలిగించే వారేమన ఉపాధ్యాయులు

**పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక**



**వనపర్తి జిల్లా ,ప్రజా స్వేచ్ఛ**

వనపర్తి జిల్లాశ్రీనివాస్ పురం ప్రాథమిక పాఠశాలలో వాల్మీకి స్టీరింగ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఉమ్మల రాములు ఆద్వర్యములోసోమవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూవిద్యార్థి ప్రతి సందేహం తీర్చుతూ విద్యార్థి లక్ష్యం నెరవేర్చేందుకు పనిచేస్తూ విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు దారి చూపించే గురువు మహోన్నత మహానేయులు అని అన్నారురాధాకృష్ణ చిత్తూరు జిల్లా పక్కల తిరుత్తనికి జిల్లాకుచెందిన వ్యక్తి అయినా తెలుగు,తమిళం అనర్గళంగా మాట్లాడే వ్యక్తి అని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం దేశంలో,రాష్ట్రంలో, జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను ప్రతి స్కూల్ లో టీచర్లు గుర్తించి సత్కరించుకోవడం సంతోషకరమని అన్నారు. రాధాకృష్ణతండ్రి చిన్నరెవిన్యూ అధికారిగా పనిచేస్తూ రాధాకృష్ణ ని ఉన్నత చదువులు చదివించారని అన్నారురాధాకృష్ణ ఉత్తమ విద్యార్థిగా చదువులో విజయం సాధిస్తూ,స్కాలర్ షిప్ సాయంతో ఉన్నత చదువులు చదివారని అన్నారురాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి చేపట్టి రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించాలని మీరు కూడా రాధాకృష్ణ తీరుగా ఉన్నత పదవులు పొందాలనిఅన్నారు.విద్యార్థిగణితం,ఆంగ్లం సబ్జెక్ట్ లు శ్రద్ధతో చదివితే ఉన్నత స్థానానికి ఎదుగుతారు.కాబట్టి ఉపాధ్యాయులు ఈ రెండు సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ చూప్పి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని అన్నారు. కావున విద్యాపరంగాఉపాధ్యాయలు,విద్యార్థులకు ఉన్నత బోధనలు చేసి ఉత్తమ విద్యార్థులనుసామాజానికి అందించాడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు కొరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శాంభవి,శ్వేత మరియు రాజేశ్వరిలనుసన్మానించారు.విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా వాల్మీకి స్టీరింగ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఉమ్మల రాములు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు నారాయణ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం

**-15 మంది ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.**



**,ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి.**

పెద్దమందడి మండల స్థాయిలో,ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం, మరియు గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీమతి మంజులత, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. వరప్రసాదరావు, పెద్దమందడి ప్రధానోపాధ్యాయులు శాంతన్న, వెంకటేష్, వివిధ సంఘాల నాయకులు అనిల్ కుమార్,వేణుగోపాల్ రెడ్డి,నిరంజన్ గౌడ్, శశివర్ధన్,లక్ష్మణ్, దర్గయ్య,మరియు మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి లో విజయోత్సవ సభ గురించి టిఎస్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో చర్చించిన

**నందిమల్ల యాదయ్య టిపిసిసి ప్రధాన కార్యదర్శి**



**వనపర్తి. జిల్లా ,ప్రజా స్వేచ్ఛ**

కామారెడ్డి విజయోత్సవ సభ నిర్వహణపై ,టి పి సి సి ప్రధాన కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ నందిమల్ల యాదయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారి దగ్గర 30 నిమిషాలు స్థల పరిశీలన,ప్రజల రాకపోకలు,సభ ఏర్పాట్లు,మరియు నిర్వహణ అంశాలపై సమగ్రంగా చర్చించారు.కామారెడ్డి విజయోత్సవ సభకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఇండియా కూటమి సభ్యులు పాల్గొంటారని తెలిపారు.నందిమల్ల యాదయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎక్కువ జనాభా గలిగిన బీసీలకు42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ప్రజా ప్రభుత్వం ఉద్యోగ నియామకాల లో,రాజకీయంగా, ఆర్థికంగా ఎదగటానికి పునాదులు వేసిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కామారెడ్డి లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బిసి కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక కొద్ది నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చేపట్టి జనాభా లెక్కల ప్రకారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది అని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ బిల్లును ఆమోదించి షెడ్యూల్ 9 చేర్చి చట్టబద్రత కల్పించామని కోరగా, కేంద్ర ప్రభుత్వం కాలం గడుపుతున్న తరుణంలో ఢిల్లీ వేదికగా ఆగస్ట్ ఆరో తేదీన జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని మాట ఇచ్చిన కామారెడ్డి లోనే ఈనెల 15 తేదీన విజయోత్సవ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి విజయోత్సవ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కోరిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**




**మెట్ పల్లి ,ప్రజా స్వేచ్ఛ**

కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో ఈ పాఠశాల నూతన భవన నిర్మాణానికి మూడు కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు. ఈరోజు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను హైదరాబాద్ లో కలిసి ఈ మేరకు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృష్ణారావుతో మాట్లాడుతూ సమస్య పట్ల సానుకూలంగా స్పందించారు. జువ్వాడి కృష్ణారావు వెంట మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, మల్లాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు నల్ల రాజన్న తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్,తల్లి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని,రంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన,

**కె.కృష్ణ నాయక్ మాజీ ఎంపీపీ ఘనపూర్**



**వనపర్తి.జిల్లా -ప్రజా స్వేచ్ఛ**

ఘనపూర్ మండల కేంద్రం లో, బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ, తల్లి దశడినకర్మ కార్యాక్రమంలో పాలుగొని, రంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచులు, బాల ఆంజనేయులు గౌడ్,దేవరిశెట్టి సురేందర్,మాజీ ఎంపీటీసీ.గోపాల్, బండారి వెంకటేష్, ఫకీరయ్య,రాంబాబు, మాన్య,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇద్దరు యువకులు ఘర్షణ ఒకరు మృతి

**ఘట్కేసర్ ప్రజా స్వేచ్ఛ**



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ బోయగూడకు చెందిన మృతుడు చినగవని భాస్కర్ కూలి పని కోసం వచ్చి ఘట్కేసర్ అంబేద్కర్ నగర్లోని అద్దె రూమ్ లో నివాసం ఉంటున్నాడు అతనితో పని చేస్తున్న సింగారం మణిదీప్ అతను పక్క గదిలో అద్దె రూమ్లో నివాసం ఉంటున్నాడు చిన్నచిన్న విషయాలకు సింగారం మణిదీప్ ఎటువంటి కారణం లేకుండా భాస్కర్ తో గొడవ పడేవాడు వారితో పని చేసే దాసు అనే వ్యక్తి జోక్యం చేసుకొని వాళ్ళిద్దరికీ నచ్చ చెప్పేవాడు అయినా సింగారం మణిదీప్ కావాలనే ఉద్దేశంతో భాస్కర్ తో పదేపదే గొడవ పెట్టుకునే వాడు భాస్కర్ దాస్ తో కలిసి మణిదీప్ రూమ్ కు వెళ్లారు నన్ను ఎలాంటి కారణం లేకుండా నాతో గొడవ ఎందుకు పడుతున్నావు అడిగాడుభాస్కర్ మణిదీప్ భాస్కర్ ను చాతి కడుపుపై కుడి వైపున కత్తితో పొడిచాడు వెంటనే దాసు మణిదీప్ ని ఆపి దాసు అతని భార్య మణిదీప్ తో కలిసి ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి భాస్కర్ ను తీసుకెళ్లారు అక్కడినుండి సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ కి తరలించారు చికిత్స పొందుతూ భాస్కర్ ఆదివారం మృతి చెందారు మృతుడు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

# పదవి విరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి




**,ప్రజా స్వేచ్ఛ ఆలేరు ప్రతినిధి**

పదవి విరమణ అనంతరం ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని శారాజీపేట ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ గౌస్, పెండ్యాల శ్రీరాములు లు అన్నారు.ఆదివారం మండలం లోని శారాజీపేట లో జరిగిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ముందుగా డాక్టర్ గా సేవలు అందించి పదవి విరమణ పొందిన దూడల యాదగిరి,ఉపాధ్యాయునిగా పదవి విరమణ చేసిన పంతుల శ్రీనివాస్,దూర్ దర్శన్ టీవీ లో పని చేసిన దూడల శ్రీనివాస్ లను ఘనముగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగానికే కానీ, మనస్సుకు కాదని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.పుట్టిన ఊరుకు పేరు తేవాలన్నారు.ఈ సమావేశంలో సంస్థ సభ్యులు మంత్రి దేవేందర్,దూడల వీరస్వామి, బత్తుల కృష్ణా రెడ్డి,సీత దామోదర్,చింతల రామకృష్ణ,దూడల సత్యనారాయణ,మహమ్మద్ సత్తార్,అయిల కొమురయ్య, పెండ్యాల రఘు నందన్, మొరిగాడి రమేష్,గిరి ఆంజనేయులు,కొత్తజు నాగ రాజు,తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ముందే చెప్పాం

**,ప్రజా స్వేచ్ఛ ఆలేరు ప్రతినిధి**



తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు- ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

# ఘనంగా ఫిజియోథెరపీ డే వేడుకలు







**జగిత్యాల జిల్లా: ,ప్రజా స్వేచ్ఛ**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఫిజియోథెరపీ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సత్యసాయి సేవా కేంద్రం వారి అద్వర్యంలో ప్రభుత్వా ఎరియా ఆసుపత్రిలో రోగులా అటెండర్లకు ఒకపూట మధ్యానం భోజనంకు అయ్యే ఖర్చును అందించి ఆహారం పంపిణీ చేయడం జరిగింది. తరువాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు వొళ్లాల అశోక్ కుమార్, ఇందూరి అనిల్ కుమార్, ఎండీ యాకూబ్, విజయ్ చరణ్, సతీష్, అజరుద్దీన్, ప్రశాంత్, మల్లేష్, సురేష్ , మహిళా ఫిజియోథెరపీ వైద్యులు శిరీష, లక్ష్మి, రమ్య, స్వప్న, మైమున తబస్సుమ్, మనీషా తదితరులు పాల్గున్నారు.

# బిజినెస్

## స్వల్ప లాభాలతో గట్టెక్కిన స్టాక్ మార్కెట్లు..




దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. మార్కెట్లు ఉదయం నుంచి ముగింపు వరకు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరవగా.. చివరకు స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,904.40 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,733.07 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 81,171.38 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 76.54 పాయింట్ల లాభంతో 80,787.30 వద్ద ముగిసింది. నిఫ్టీ 32.15 పాయింట్లు పెరిగి.. 24,773.15 వద్ద స్థిరపడింది. ఆటో, మెటల్, ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంకులు రాణించడంతో నిఫ్టీ 24,885.50 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. అయితే, చివరి గంటలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో.. స్వల్ప లాభాలతో బయటపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5శాతం పెరిగాయి. నిఫ్టీలో ప్రధానంగా టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐషర్ మోటార్స్, ఎం అండ్ ఎం, బజాజ్ ఆటో నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా నష్టపోయాయి. ఆటో ఇండెక్స్ 3.3శాతం, రియాలిటీ ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ 0.5 శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. కార్లు, ఎస్‌యూవీల ధరల తగ్గింపుతో టాటా మోటార్స్ షేర్లు 3.6శాతం పెరిగాయి, ఐసీఈ ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియోలో ధరల తగ్గింపుతో మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి. సింగపూర్‌కు చెందిన హొరిజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీస్‌తో అవగాహన ఒప్పందంతో బీహెచ్ఈఎల్ షేర్ ధర 2.3శాతం పెరిగింది. జుహై పివిన్ న్యూ ఎనర్జీతో వ్యూహాత్మక భాగస్వామ్యం తర్వాత సర్వోటెక్ షేర్లు 5.8శాతం పెరగ్గా.. భూటాన్‌లో 570 మెగా వాట్స్ జలవిద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడంతో అదానీ పవర్ షేర్ ధర 4.2శాతం పెరిగింది. స్పైస్‌జెట్ షేర్లు 3.25శాతం.. వేదాంత 2శాతం, జైప్రకాష్ అసోసియేట్స్ షేర్లు 5శాతం పడిపోయాయి.

## బంగారం కొనాలనుకునే వారికి బిగ్ రిలీఫ్..

### రికార్డు స్థాయి నుంచి ఎంత తగ్గిందో తెలుసా..?

బంగారం ధరలు బెంబేలిస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డుస్థాయికి చేరాయి. తాజాగా పుత్తడి ధరలు కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్ ఇచ్చాయి. సోమవారం పసిడి ధరలు స్వల్పంగా దిగివచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.200 తగ్గి తులానికి రూ.1,07,670కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. స్టాకిస్టులు తాజాగా అమ్మకాలు జరపడంతో 22 క్యారెట్ల పసిడి రూ.200 తగ్గి తులానికి రూ.1,06,800కి చేరుకుంది. అదే సమయంలో వెండి ధరలు సైతం స్వల్పంగా పతనమయ్యాయి. అమ్మకాల ఒత్తిడిలో కారణంగా రూ.వెయ్యి తగ్గి.. కిలోకు 1.26లక్షలకు చేరుకుంది. మరో వైపు ఫ్యూచర్ మార్కెట్‌లో గోల్డ్, వెండి ధరలు ప్రారంభంలో ధరలు తగ్గినా.. ఆ తర్వాత కోలుకొని సరికొత్త రికార్డులను తాకాయి. ఎంసీఎక్స్‌లో అక్టోబర్ డెలివరీకి సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ 0.41 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,08,175 చేరి సరికొత్త రికార్డును నెలకొల్పింది.డిసెంబర్ ఫ్యూచర్స్ కూడా రూ. 370 పెరిగి తులానికి రూ.1.09 లక్షల మార్క్‌ని



దాటింది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. బంగారం ఇప్పటికీ నియంత్రణలోనే ఉందన్నారు. సోమవారం ప్రారంభంలో నష్టాల నుంచి కోలుకుందన్నారు. సురక్షితమైన డిమాండ్, వడ్డీ రేటు కోత అంచనాలు, స్థిరమైన యూఎస్ డాలర్ మద్దతుతో అధికంగా ట్రేడ్ అయ్యిందని పేర్కొన్నారు. వెండి ఫ్యూచర్స్ బలంగా పునరాగమనం చేశాయన్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో సోమవారం డిసెంబర్ డెలివరీకి సంబంధించిన వెండి ధర కిలోకు 1.36 శాతం పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి రూ.1,26,400కి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ 35.11 డాలర్లు పెరిగి ఔన్సుకు 3,621.92 చేరి సరికొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. డిసెంబర్ డెలివరీకి సంబంధించిన కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు 3,662 డాలర్ల రికార్డు గరిష్టాన్ని తాకింది. ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధన విశ్లేషకురాలు రియా సింగ్ మాట్లాడుతూ బంగారం రికార్డు స్థాయిలో పెరుగుతూనే ఉందన్నారు.స్పాట్ ధరలు ఔన్సుకు 3,600 డాలర్లు దాటాయని.. ఫ్యూచర్స్ ధరలు ఔన్సుకు 3,650 దాటాయన్నారు. ఫెడరల్ రిజర్వ్, బలహీనంగా ఉన్న యూఎస్ లేబర్ మార్కెట్ డేటా బంగారం ర్యాలీకి మద్దతు ఇచ్చిందన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో 4 శాతానికిపైగా పెరిగిందని.. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 36 శాతానికిపైగా పెరిగిందని రియా సింగ్ పేర్కొన్నారు. రష్యా, మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ధరల పెరుగుదలకు కారణమయ్యాయన్నారు. స్పాట్ సిల్వర్ 0.56 శాతం పెరిగి ఔన్స్‌కు 41.23 వద్ద ట్రేడవుతున్నది. ప్రపంచ మార్కెట్లలో కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్ 0.67 శాతం పెరిగి ఔన్స్‌కు 41.83కి చేరింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,08,380 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.99,350 పలుకుతున్నది. ఇక కిలో వెండి రూ.1.37లక్షల వద్ద ట్రేడవుతున్నది.

## 20 లక్షలు తగ్గనున్న లెక్సస్ కారు

### వాహన ధరలకు కోత పెట్టినకియా, ఎంజీ తదితర

వాహనాలపై జీఎస్టీని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మరో అరడజన్ వాహన సంస్థలు తమ వాహన ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. వీటిలో కియా ఇండియా, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్, ఆడీ, నిస్సాన్, లెక్సస్, టీవీఎస్‌లు ఉన్నాయి. కియా, ఎంజీ మోటర్, ఆడీ ధరలు వెంటనే అమలులోకి రాగా, కానీ నిస్సాన్, లెక్సస్ వాహన ధరలు మాత్రం ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. టీవీఎస్ మోటర్ వాహన ధరలను



తగ్గించేదానిపై కసరత్తు చేస్తున్నది.

-కియా ఆయా మాడళ్లను బట్టి రూ.48,513 నుంచి రూ.4,48,542 వరకు తగ్గించింది.

-జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ మాడళ్ల ధరలను రూ.54 వేల నుంచి రూ.3.04 లక్షల వరకు దించింది.

-ఆడీ ఇండియా తమ వాహన ధరలను రూ.2.6 లక్షల నుంచి రూ.7.8 లక్షల వరకు కోత విధించింది.

-నిస్సాన్ మోటర్ కాంప్యాక్ట్ ఎస్‌యూవీ మాగ్నైట్ మాడల్ ధరను లక్ష రూపాయల వరకు దించింది. ఈ రేటు 22 నుంచి అమలులోకి రానున్నాయి.

-లెక్సస్ ఇండియా కూడా తన లగ్జరీ కార్ల ధరలను రూ.1.47 లక్షల నుంచి రూ.20.8 లక్షల వరకు తగ్గించింది. ఈ రేట్లు 22 నుంచి అమలులోకి రానున్నాయని ఒక ప్రకటనలో వెల్లడించింది.

# స్పోర్ట్స్

## కుంబ్లే ముందు ఏడ్చేశా

**ముంబై**

ఐపీఎల్‌లో క్రిస్ గేల్ కు ప్రత్యేక స్థానం. పొట్టి ఫార్మాట్ క్రికెట్‌లో అతను తన పవర్ హిట్టింగ్‌తో క్రికెట్ ప్రేక్షకుల్ని థ్రిల్ చేశాడు. పలు ఫ్రాంచైజీల తరపున ఆడుతూ.. భారీ షాట్లతో అతను ఆకట్టుకున్నాడు. అయితే క్రిస్ గేల్ ఓ దశలో డిప్రెషన్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. పంజాబ్ కింగ్స్ జట్టు తరపున ఆడుతున్న సమయంలో తీవ్ర మనోవేదనకు గురైనట్లు గేల్ చెప్పాడు. శుభంకర్ మిశ్రాకు ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో గేల్ ఈ విషయాన్ని చెప్పాడు. కెరీర్ ముగింపు దశలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపాడు ఐపీఎల్‌లో అత్యధికంగా 175 రన్స్ చేసిన బ్యాటర్‌గా గేల్ రికార్డు క్రియేట్ చేశాడు. దీంతో పాటు ఎన్నో రికార్డులను అతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ కెరీర్ ఆరంభంలో అతను కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఆడాడు. ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సమయంలో అతను



రికార్డులు తిరగరాశాడు. కోహ్లీ, డివిల్లీర్స్‌తో కలిసి ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించాడు. కెరీర్ చివరి దశలో అతను పంజాబ్ కింగ్స్ జట్టుకు ఆడాడు. అయితే 2018 నుంచి పంజాబ్ తరపు 41 మ్యాచ్‌లు ఆడి 1339 రన్స్ స్కోర్ చేశాడతను. 2021 మధ్యలోనే అతను ఫ్రాంచైజీ నుంచి తప్పుకున్నాడు. కోవిడ్ నిబంధనల నేపథ్యంలో ఆ టోర్నీ జరిగిన విషయం తెలిసిందే. తన ఐపీఎల్ జర్నీ అకస్మాత్తుగా ముగిసిందని గేల్ తెలిపాడు. పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ తన పట్ల అమర్యాదగా ప్రవర్తించినట్లు పేర్కొన్నాడు. తాను డిప్రెషన్‌లోకి వెళ్లే రీతిలో ఆ జట్టు చేసిందని ఆరోపించాడతను. ఓ సీనియర్‌గా తనకు అక్కడ గౌరవం దక్కలేదన్నాడు. లీగ్ కోసం ఎంతో చేశానని, ఫ్రాంచైజీకి విలువ తీసుకువచ్చానని, కానీ ఆ సమయంలో అగౌరవపరచడం సరికాదు అని గేల్ అన్నాడు. ఓ పిల్లోడిలా చూశారని, ఆ సమయంలో తన జీవితంలో తొలిసారి డిప్రెషన్ ఆలోచనలు వచ్చినట్లు గేల్ చెప్పాడు. తనకు జరిగిన అమర్యాద పట్ల అనిల్ కుంబ్లే ముందు ఏడ్చేసినట్లు తెలిపాడు. కోచ్, ఫ్రాంచైజీ వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ కుంబ్లే ముందు తన బాధను వెలగక్కినట్లు చెప్పాడు. ఆ సీజన్‌లో మొంబై ఇండియన్స్‌తో చివరి మ్యాచ్ ఆడేశానని, అప్పటి పంజాబ్ కెప్టెన్ కేఎల్ రాహుల్ మరో మ్యాచ్ ఆడాలని కోరినా, తాను ఆడలేకపోయినట్లు గేల్ గుర్తు చేశాడు.

## ఆసియావార్.. నేటి నుంచి మెగాటోర్నీ షురూ

### టైటిల్ ఫేవరెట్‌గా టీమ్‌ఇండియా

**దుబాయ్**

: క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ టోర్నీకి సన్నాహకంగా భావిస్తున్న ఆసియాకప్‌నకు మంగళవారం తెరలేవనుంది. ఎనిమిది జట్ల సమాహారంతో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియాకప్ అభిమానులను అలరించడం ఖాయంగా కనిపిస్తున్నది. ఎనిమిది సార్లు విజేత, డిఫెండింగ్ చాంపియన్ టీమ్‌ఇండియా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుండగా, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఒమన్, యూఏఈ, అఫ్గానిస్థాన్, హాంకాంగ్ పోటీలో ఉన్నాయి. అఫ్గానిస్థాన్, హాంకాంగ్ మధ్య అబుదాబి వేదికగా మ్యాచ్‌తో ఆసియా టోర్నీ అట్టహాసంగా మొదలుకానుంది. వాస్తవానికి షెడ్యూల్



ప్రకారం భారత్‌లో ఆసియా కప్ జరుగాల్సి ఉన్నా.. పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వేదికను యూఏఈకి బదిలీ చేశారు.

ఇదిలా ఉంటే సెప్టెంబర్‌లో ఏడారి నగరంలో ఉన్న వేడి ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని నిర్ణీత సమయం కంటే అర్థగంట ఆలస్యంగా 8గంటలకు(భారత కాలమానం ప్రకారం) మొదలుకానున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరిగే టీ20 ప్రపంచకప్ దృష్ట్యా ఈసారి ఆసియా టోర్నీని పొట్టిఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. దిగ్గజ క్రికెటర్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ రిటైర్మెంట్ తర్వాత టీమ్‌ఇండియా తొలిసారి ఆసియాకప్‌లో ఆడబోతున్నది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ బలంగా కనిపిస్తున్నది. ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన యువ క్రికెటర్లకు పెద్దపీట వేసిన బీసీసీఐ భారీ మార్పుల్లేకుండానే 17 మందితో కాకుండా 15 మందితో జట్టును ప్రకటించింది. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌ను పక్కకుపెట్టిన బీసీసీఐ సెలెక్టర్లు కోర్‌టీమ్‌కు మొగ్గుచూపారు


భారత్ షెడ్యూల్:

సెప్టెంబర్ 10: భారత్ × యూఏఈ

సెప్టెంబర్ 14: భారత్ ×పాకిస్థాన్

సెప్టెంబర్ 19: భారత్ × ఒమన్

## ట్రై సిరీస్ ఫైనల్లో హ్యాట్రిక్ తీసిన పాకిస్థానీ బౌలర్




**షార్జా**

ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన యూఏఈ టీ20 ట్రై సిరీస్ ఫైనల్లో పాకిస్థానీ బౌలర్ మొహమ్మద్ నవాజ్( హ్యాట్రిక్ తీశాడు. ఈ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై 75 రన్స్ తేడాతో పాకిస్థాన్ విక్టరీ కొట్టింది. ఆ జట్టు బౌలర్ నవాజ్ తన స్పిన్ మంత్రంతో ఆఫ్ఘన్‌ను కట్టడి చేశాడు. ఫైనల్లో 19 రన్స్ ఇచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడుతను. 142 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆఫ్ఘన్ జట్టు 15.5 ఓవర్లలో 66 రన్స్‌కే ఆలౌటైంది. పాక్ జట్టులో ఫకర్ జమాన్ 27 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆఫ్ఘన్ కెప్టెన్ రషీద్ ఖాన్ మూడు వికెట్లు తీసుకున్నాడు.పాక్ స్పిన్నర్ నవాజ్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో చివరి రెండు బంతులకు వికెట్లు తీసుకున్నాడు. దార్విశ్ రసూలీ, అజ్మతుల్లా ఓమర్‌జాయి వికెట్లను తీశాడతను. అయితే ఆ తర్వాత ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో తొలి బంతికే ఇబ్రహీమ్ జద్రాన్‌ను ఔట్ చేసి తన ఖాతాలో హ్యాట్రిక్ వేసుకున్నాడతను. టీ20ల్లో హ్యాట్రిక్ తీసిన మూడవ పాకిస్థానీ బౌలర్‌గా నవాజ్ నిలిచాడు. గతంలో ఫహీమ్ అష్రఫ్, మొహమ్మద్ హస్నైన్ హ్యాట్రిక్ తీశారు.



# వరుస ప్రాజెక్టులతో అమ్మడు బిజీ బిజీ..

## టాలీవుడ్ లో చక్రం తిప్పుతున్న కుర్ర హీరోయిన్..

యంగ్ అండ్ బ్యూటీఫుల్ హీరోయిన్ రితికా నాయక్.. ఇప్పుడు తెలుగులో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఇప్పుడిప్పుడే వరుస అవకాశాలు అందుకుంటూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. కెరీర్ మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న పాత్రలలో నటించింది.ప్రస్తుతం ఈ అమ్మడు వయసు 27 సంవత్సరాలు. 1997 అక్టోబర్ 27న ఢిల్లీలో జన్మించిన ఈ బ్యూటీ అక్కడే విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుంది. విమెన్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాలేజీలో డిగ్రీ కంప్లీట్ చేసుకుంది.నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ.. 2019 నుంచి సినిమా ప్రపంచంలోకి ఎంట్రీ ఇచ్చింది. 2022లో విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం చిత్రంలో సెకండ్ హీరోయిన్ గా నటించింది. ఇందులో తన నటనతో ఆకట్టుకుంది.నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ.. 2019 నుంచి సినిమా ప్రపంచంలోకి ఎంట్రీ ఇచ్చింది. 2022లో విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం చిత్రంలో సెకండ్ హీరోయిన్ గా నటించింది. ఇందులో తన నటనతో ఆకట్టుకుంది.దీంతో ఇప్పుడు ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నటిస్తున్నాయి. అలాగే ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా.. వరుణ్ తేజ్ జోడిగా నటిస్తుంది. ఇవే కాకుండా తెలుగులో ఈ బ్యూటీకి మరిన్ని ఆఫర్స్ క్యూ కట్టినట్లు సమాచారం.



# ఓటీటీకి.. దేశాన్ని షేక్ చేసిన రొమాంటిక్ సినిమా.!

## ఎప్పటినుంచంటే

సుమారు రెండు నెలల క్రితం జూలై 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లకు వచ్చి వచ్చి సంచలనం సృష్టించిన హిందీ చిత్రం సయ్యారా . దాదాపు రూ.45 కోట్ల లోపు బడ్జెట్‌తో అహాన్ పాండే అనీత్ పడ్డా హీరో హీరోయిన్లుగా యశ్‌రాజ్ ఫిలిమ్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా లవ్ చిత్రాల మాష్టర్ మోహిత్ సూరి డైరెక్ట్ చేశాడు. ఓ అనామక చిన్న చిత్రం గా ఎలాంటి అంచనాలు లేకుండా ప్రేక్షకుల ఎదుటకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వరద పారించింది. సుమారు రూ. 580 కోట్లను కొల్లగొట్టి ఈ యేడు బాలీవుడ్ సినిమాల టాప్ గ్రాసర్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. స్టిల్ ఇప్పటికీ చాలా థియేటర్లలో విజయవంతంగా నడుస్తోన్న ఈ మూవీ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు సంసిద్ధమైంది.వాణి బత్రా (అనీత్ పడ్డా) మహేశ్ అనే కుర్రాడితో ప్రేమలో ఉండి పెళ్లి వరకు వెళుతుంది.. తీరా పెళ్లి చేసుకునే సమయానికి నాకు కేరీరే ముఖ్యమంటూ వాణిని వదిలేసి వెళ్లిపోతాడు దీంతో ప్రేమలో విఫలమైన యువతి, డిప్రెషన్‌లోకి వెళ్ళిపోతుంది. ఆపై తను చేసే రచనలు కూడా బంద్ చేస్తుంది.మరోవైపు సంగీతం అంటే ప్రాణం పెట్టే క్రిష్ కపూర్ ఎలాగైనా మ్యూజిక్‌లో పైస్థాయికి ఎదగాలని లక్ష్యంతో అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉంటాడు. ఓ సందర్భంలో వాణిని కలిసిన కృష్ణ ఆమె రాసిన పాటలకు ఫిదా అవుతాడు ఆపై ఆమెతో ప్రేమలో పడతాడు.. కానీ వాణికి అల్జీమర్స్ తహా అనారోగ్య సమస్య ఉందని తెలుసుకున్న క్రిష్ వాణికి చేదోడు వాదోడుగా ఉంటాడు.ఈక్రమంలో ఇరువురి తల్లిదండ్రులు రావడం, ఆపై జరిగే పరిణామాల నేపథ్యంలో ఇద్దరి మధ్య ఎడబాటు వస్తుంది. ఈ నేపథ్యంలో వారు చివరకు కలిశారా లేదా, వాణ అల్జీమర్స్ ఇష్యూ ఏమైంది, క్రిష్ సంగీతంలో రాణించాడా లేదా అనే పూర్తి ఎమోషనల్ కథనంతో సినిమా మ్యూజికల్ డ్రామాగా సాగుతుంది. ఇప్పుడీ సినిమా సెప్టెంబర్ 12 నుంచి నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ లో కేవలం హిందీ భాషలో మాత్రమే స్ట్రీమింగ్‌కు రానుంది. సినిమాను మళ్లీ చూడాలనుకునే వారు, థియేటర్లలో మిస్సయిన వారికి ఇది రొమాంటిక్ సమాచారం. అయితే ఇకటి రెండు సన్నివేశాల్లో ద్దులు, ఇంటిమేట్ సన్నివేశాలు ఇబ్బంది పెడుతాయి. పిల్లలు లేకుండా ఈ సినిమా సయ్యారా చూడడం బెటర్.




# రామ్ పాడిన 'పప్పీ షేమ్' లిరికల్ సాంగ్ రిలీజ్..

## యూత్‌లో హిట్ టాక్!

ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' నుండి సెకండ్ లిరికల్ సాంగ్ విడుదలైంది. "పప్పీ షేమ్" అంటూ సాగిన ఈ పాట, తమాషా టోన్‌లో వినిపించే యూత్‌ఫుల్ లిరిక్స్ తో, పెప్పీ బీట్స్, మాస్ హంగులతో అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ పాటలో రామ్ వేసిన ఎనర్జిటిక్ స్టెప్పులు, పాట మధ్యలో వచ్చే డైలాగ్స్ మరింత హైలైట్‌గా నిలుస్తున్నాయి. సంగీత దర్శకులు వివేక్ అండ్ మెర్విన్ సమర్పించిన మ్యూజిక్‌కు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఇక్కడ విశేషం ఏమిటంటే ఈ పాటను రామ్ పోతినేని స్వయంగా పాడారు. ఇది ఈ సినిమాలో ఆయన పాడిన రెండో సాంగ్ కావడం విశేషం.వీడియోలోని విజువల్స్, డాన్స్ మూమెంట్స్, క్యాచీ బీట్ అన్ని కూడా యూత్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. 'ఆంధ్ర కింగ్ తాలుకా' మ్యూజికల్ ప్రమోషన్‌లలో ఇది ఓ మేజర్ హైలైట్‌గా మారింది.'ఆంధ్రా కింగ్ తాలూకా'కు మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తుండగా ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ సంస్థ మీద నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇందులో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించి అలరించనున్నారు. రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమాకు సంగీతం: వివేక్ - మెర్విన్ అందిస్తున్నారు. ఇప్పటికే మూవీకి సంబంధించి ఓ గ్లింప్స్ కూడా రిలీజ్ అయింది. ఇది అభిమానులని ఎంతగానో ఆకట్టుకుంది. ఇది చూశాక చాలా రోజులకు రామ్ మళ్లీ ఓ ప్రేమ కథలో నటిస్తున్నట్టుగా అర్థమైంది. ఇన్నాళ్లు మాస్ మంత్రం జపిస్తూ వచ్చిన రామ్ ఈ సారి స్లిమ్ అండ్ క్లీన్ లుక్‌లో అమ్మాయిల మనసు దోచే మునుపటి రామ్ గా కనిపించబోతోన్నాడు.



# తెలుసు కదా అలాంటి కథే

సిద్ధు జొన్నలగడ్డ, కథానాయకుడిగా రూపొందుతున్న రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. ప్రముఖ ట్కాస్టెలిస్ట్ నీరజా కోన ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ప్రతిష్టాత్మక పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం నిర్మాణం తుది దశకు చేరుకుంది.తాజాగా కథానాయిక రాశీ ఖన్నా తన షూటింగ్‌ని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరిచిపోలేని కథలు కొన్ని ఉంటాయి. అలాంటి కథే 'తెలుసు కదా'. అద్భుతమైన అనుభవాలను పంచిన ప్రయాణమిది. ఈ జర్నీలో నాతో పాటు నడిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మేం సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజుకోసం ఎదురుచూస్తున్నా.' అని తెలిపారు రాశీ ఖన్నా. దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: జ్ఞానశేఖర్ వీఎస్, సంగీతం: తమన్.



# ఆ పొగడ్తలకు అసలు కారణం ఇదేనా?

కన్నడభామ రుక్మిణి వసంత్ బంపర్ ఆఫర్ కొట్టేసిందని టాలీవుడ్ టాక్. రీసెంట్‌గా 'మదరాసి'తో సందడి చేసిన ఈ అందాలభామ ప్రస్తుతం ఎన్టీఆర్-నీల్ ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. దీనితోపాటు మరో ప్రస్టేజియస్ ప్రాజెక్ట్‌లో కూడా రుక్మిణి భాగం కానున్నట్టు తెలుస్తున్నది. ఆ వివరాల్లోకెళ్తే.. సుకుమార్ దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే.'పెద్ది' తర్వాత రామ్‌చరణ్ చేసే సినిమా ఇదే కావడం గమనార్హం. ఈ సినిమాలో కథానాయికగా రుక్మిణి వసంత్ ఖారారైనట్టు సమాచారం. రీసెంట్‌గా 'మదరాసి' సినిమా ప్రమోషన్స్‌లో తనకు రామ్‌చరణ్ అంటే ఇష్టమంటూ తెగ పొగిడేసింది రుక్మిణి వసంత్. ఆ పొగడ్తలకు అసలు కారణం ఇదేనంటూ ఫిల్మ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492